

సీవరేజ్ పైపులైను పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

డివిజన్ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): డివిజన్ అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి నిరంతరం కృషిచేస్తున్నానని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. రామ్‌నరేష్‌నగర్‌లోని ఐదవ లైన్‌లో నూతనంగా నిర్మిస్తున్న సివరేజ్ పైపు లైను పనులను సోమవారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు వేగవంతంగా, నాణ్యతాప్రమాణాలతో పూర్తిచేయాలన్నారు. పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ సిబ్బంది, వాటర్‌వర్క్స్ సూపర్‌వైజర్ నరేంద్ర, నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



భక్తులకు భోజనం వడ్డిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

హైదర్‌నగర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ దత్తాత్రేయ కాలనీలోని సాయిబాబా ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో ఆయన పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, ప్రసాద్, పోశెట్టిగౌడ్, నాగేష్‌గౌడ్, జగదీష్, మధుసూదన్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, శంకర్‌గౌడ్, మంజుల, నాగమణి, ప్రసన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బుక్స్ పంపిణీ



కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రిన్సిపాల్ వెంకటయ్య పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. బాగా చదువుకుని అమ్మానాన్నలతో పాటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఆంధ్రజ్యోతి



మృత్యుంజయ యాగం నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

కొనసాగుతున్న వెంకన్న బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి 32వ వార్షికోత్సవ వేడుకలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. సోమవారం మృత్యుంజయయాగం, లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అల్లాపూర్‌లో నేడు ఎమ్మెల్యే పర్యటన

అల్లాపూర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్‌లో మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించనున్నారు. సర్దార్‌నగర్ హిందూ శ్మశానవాటిక, కాముని చెరువు పరిసరాల పరిశీలన అనంతరం రాజీవ్‌గాంధీనగర్‌లోని బస్తీ దవాఖానాను ఆయన తనిఖీ చేయనున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. అదే విధంగా సున్నం చెరువు పూడికతీత పనులను కూడా పరిశీలించనున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు.



కాంస్య పతకంతో ఆరాధ్య

జాతీయ కరాటే పోటీల్లో ఆరాధ్యకు కాంస్యం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మియాపూర్‌కు చెందిన తాళపత్రి ఆరాధ్య కాంస్య పతకం గెలుచుకుంది. ఈ నెల 12 నుంచి డెహ్రాడూన్‌లో జరుగుతున్న ఈ పోటీలు ఆదివారంతో ముగిశాయి. కరాటే పోటీల్లో వ్యక్తిగత విభాగంలో ఆరాధ్య తృతీయ స్థానంలో నిలిచి పతకం సాధించింది. ఆరాధ్య గతంలో జరిగిన కామన్వెల్త్ కరాటే చాంపియన్‌షిప్‌లోనూ స్వర్ణ, కాంస్య పతకాలు గెలిచింది. మియాపూర్‌లోని రైయన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో కోచ్ నరేష్ వద్ద ఆరాధ్య శిక్షణ తీసుకుంటోంది.

హౌసింగ్‌బోర్డు స్థలంలో అక్రమ నిర్మాణాల తొలగింపు

పేట్ బషీరాబాద్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : హౌసింగ్ బోర్డు స్థలంలో వెలిసిన అక్రమ షెడ్లను, టీ స్టాళ్లను అధికారులు సోమవారం తొలగించారు. కుత్బుల్లాపూర్ ఏపీహెచ్‌బీ కాలనీలోని హౌసింగ్ బోర్డు స్థలంలో పదేళ్లుగా ఇసుక, కంకర, ఇటుక విక్రయాలు, టీ స్టాళ్లు, చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వీరికి గతంలోనే రెండు సార్లు అధికారులు నోటీసులిచ్చినా తొలగించకపోవడంతో హౌసింగ్‌బోర్డు ఈఈ అంకమరావు, సెక్రెటరీ రాజేష్‌లు సిబ్బందితో కలిసి డబ్బాలను తొలగించారు. 10 రోజుల్లో వాటిని తొలగించాలని అధికారులు సూచించారు. ఇసుక, కంకర తొలగించకపోతే వాటిని తామే తరలిస్తామని హెచ్చరించారు. దీంతో లారీ యజమానులు, వ్యాపారస్తులు 15 రోజుల్లో మొత్తం ఖాళీ చేస్తామని కోరారు. త్వరలోనే రెండెకరాల 25 గుంటల హౌసింగ్ బోర్డు స్థలాన్ని వేలం నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.

బాలికలకు భరోసా.. భవిష్యత్తుకు బాటలు!

- కార్పొరేట్‌కు దీటుగా మూసాపేటలో బోధన
- జనతానగర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో భారీగా అడ్మిషన్లు
- ఉపాధ్యాయుల కృషితో అద్భుత మార్పు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఎటు చూసిన కార్పొరేట్ పాఠశాలల హవా కనిపిస్తున్న ఈ కాలంలో.. ఓ బాలికల ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్‌కు దీటుగా రాణిస్తుంది. ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో నాలుగేళ్లుగా అద్భుతమైన ఫలితాలు సాధిస్తూ.. కార్పొరేట్ స్కూళ్ల కంటే అద్భుతమైన ఫలితాలు సాధిస్తోంది. దీంతో ఈ స్కూల్‌కు గిరాకీ అమాంతం పెరిగిపోయింది. ప్రైవేట్‌లో చదివే వారు కూడా ప్రభుత్వ బాలికల పాఠశాలలో అడ్మిషన్ తీసుకుంటున్నారు. ఇంతకీ ఈ స్కూల్ ఎక్కడనేగా మీ అనుమానం.. అదేనండీ మూసాపేటలోని జనతానగర్ ప్రభుత్వ బాలికల పాఠశాల. ఈ పాఠశాలలో చేరేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం బారులు తీరుతున్నారు.



జనతానగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల



అడ్మిషన్ కోసం క్యూ కట్టిన విద్యార్థులు

కార్పొరేట్ తరహాలో..

ప్రభుత్వ పాఠశాల అంటే చిన్న చూపు చూడడం సహజమే. కానీ ఈ పాఠశాల అలా కాదు. ఈ పాఠశాలలో ప్రైవేట్, కార్పొరేట్‌కు దీటుగా బోధన అందితుంది. ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బోధన అందిస్తున్నారు. రెగ్యులర్ చదువుతో పాటు టెన్త్ అవ్వగానే స్వయం ఉపాధి లేదా ఉద్యోగ అవకాశాల కోసం అపీరియల్, హెల్త్ అండ్ వెల్‌నెస్ రెండు ఒకేషనల్ కోర్సులను అందిస్తున్నారు. బ్రైట్‌నెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి మంజూరు అయిన కంప్యూటర్లకు ఇవి అదనం. డిజిటల్ క్లాస్ రూమ్స్ ద్వారా బోధన చేస్తున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో సోనియా 579, త్రివేణి 572 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. 500 కంటే ఎక్కువ మార్కులు వచ్చిన వారికి ఆలివ్ మిఠాయి యజమాని దొరరాజు రూ.లక్ష క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని, హిందీ, క్రాఫ్ట్ టీచర్స్ పోస్టులు మంజూరైనా భర్తీ చేయలేదని, ప్రభుత్వం వెంటనే ఈ రెండు పోస్టులకు టీచర్లను కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

జోరుగా అడ్మిషన్లు..

జనతానగర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 2003లో ప్రారంభమైంది. ఇక్కడ 6-10వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియం, 9, 10 తరగతుల్లో తెలుగు మీడియంలోనూ అడ్మిషన్లు తీసుకుంటున్నారు. గతేడాది 800 మంది చదువు కోగా.. ఈ ఏడాది సోమవారం నాటికి 762 మంది అడ్మిషన్ పొందారు. మిగిలిన సీట్ల కోసం మూసాపేట్ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల అడ్మిషన్ కోసం క్యూ తీరుతున్నారు.

ఇంటర్‌లో ఉచిత విద్య..

జనతానగర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఫ్రీ స్టడీ అందిస్తున్నారు. ఐ విజన్ ఫౌండేషన్, ఉడాన్ లాంటి సంస్థలు ఈ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమవుతున్నారు. బాలికల కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని వారికి ఇంటర్‌లో ఉచిత బోధన అందిస్తున్నారు. గతేడాది 31 మందికి ఉచితంగా చదవు అందించారు.



ఒకేషనల్ కోర్సులో ఎంబ్రాయిడింగ్ శిక్షణ (ఫైల్)

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



బాలికల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా ఉపాధ్యాయులందరూ సమష్టిగా పని చేస్తున్నారు. అందుకు పదో తరగతిలో వచ్చిన ఫలితాలే నిదర్శనం. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్న విషయాన్ని తల్లిదండ్రులకు వివరిస్తున్నాం. చాలా మంది వచ్చి స్కూల్‌లో చేరుతున్నారు. స్కూల్‌లో చేరిన వారికి ఉచితంగా బుక్స్, యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. కంప్యూటర్ చదువుతో పాటు ఉద్యోగ, ఉపాధి కోసం ఒకేషనల్ కోర్సులను ఆఫర్ చేస్తున్నాం. స్వచ్ఛంద సంస్థల సహకారంతో డిక్షనరీలు, పరీక్ష సామగ్రి, ఆర్వో ప్లాంటు ద్వారా సురక్షిత తాగునీటి సరఫరాను అందిస్తున్నాం. ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం. ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నాయి.

- నాగళ్ల క్రిష్ణకుమారి, ప్రధానోపాధ్యాయురాలు, జనతానగర్ బాలికల ఉన్నత పాఠశాల

ప్రజల దృష్టి మరల్చేందుకే నోటీసులు

- హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతీస్తున్న కాంగ్రెస్
- కేసీఆర్, కేటీఆర్‌కు నోటీసులివ్వడంపై ఎమ్మెల్యే ఆగ్రహం

కూకట్‌పల్లి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చేందుకే కేసీఆర్, కేటీఆర్‌కు నోటీసులు పంపుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం తెలంగాణ భవన్ నుంచి ఏసీబీ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ నోటీసులకు కేసీఆర్, కేటీఆర్ భయపడరని అన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పార్టీ నేతలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ధర్మం ఎప్పటికైనా గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పాలనలో హైదరాబాద్ ఇమేజ్ మొత్తం దెబ్బతీశారని విమర్శించారు. రాష్ట్రం సిద్ధించిన పదేళ్లలోనే తెలంగాణ దేశంలో అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కాంగ్రెస్ పాలనలో చిన్న వ్యాపారులు మొదలుకుని అన్ని రంగాల వారు ఆవేదన చెందుతున్నారని అనానరు. రియల్ రంగం పూర్తిగా కుదేలైందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ కోసం ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ పాలకులకు ప్రజలు ఈ సారి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బీఆర్ఎస్ కో ఆర్డినేటర్ సతీష్‌అరోరా, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు తెలంగాణ భవన్‌కు వెళుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకులు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జడ్సీ అపూర్వ్‌చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 15 ఫిర్యాదులు అందాయి. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని జడ్సీ ప్రజలకు హామీనిచ్చారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత విభాగాలకు బదిలీ చేశారు. పునరావృతమయ్యే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

మాన్‌సూన్‌పై సమావేశం..

వర్షాకాలంలో తలెత్తే సమస్యలను ముందుగానే అంచనా వేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జడ్సీ అపూర్వ్ చౌహాన్ అన్నారు. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, అర్బన్ బయో డైవర్సిటీ, టీజీఎస్‌పీడీసీఎల్, జలమండలి, హైడ్రా అధికారులతో కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని అన్నారు. కూకట్‌పల్లి, మూసాపేట్, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్లలో చేపట్టాల్సిన పనులను అధికారులకు వివరించారు. వర్షాకాలం ముగిసే వరకు అధికారులు అలర్ట్‌గా ఉండాలన్నారు.



వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- రూ.1.60 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గచ్చిబౌలి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ల పరిధిలో రూ.1.60 కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చాలా కాలంగా కొండాపూర్, శ్రీరాంనగర్, రాఘవేంద్రనగర్, మసీదుబండ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఇబ్బందులను గమనించి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. భూగర్భ డ్రైనేజీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రజలు మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ముందువరుసలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జలమండలి అధికారులు సందీప్, రమేశ్, కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మసీదుబండలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

వైద్యులు సేవాగుణాన్ని పెంపొందించుకోవాలి : హుస్సేన్

షాపూర్‌నగర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): వైద్యులు సేవాగుణాన్ని పెంపొందించుకోవాలని సీపీడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హుస్సేన్ అన్నారు. సీజనల్ వ్యాధులపై ఆర్ఎంపీ, పీఎంపీలకు సోమవారం షాపూర్‌నగర్‌లోని శుభం హోటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని సూచించారు. పేదలకు సకాలంలో ప్రథమ చికిత్స అందించి అందరి మన్ననలు పొందాలని ఆర్ఎంపీ, పీఎంపీలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ పెద్ది, రవళి, బయోటోరియామ్ కోచర్ ఎండీ ఖాదర్, సీపీడబ్ల్యూఏ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులతో డా. హుస్సేన్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 23, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజీ 16, బీన్స్ 55, క్యారెట్ 40, గోబిపువ్వు 28, దొండకాయ 18, చిక్కుడుకాయ 45, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 27, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 28, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 24-30, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 75, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్, బాలాజీనగర్ సెక్షన్ల పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈలు వాణి, భీమాలింగప్ప వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. వసంతనగర్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సర్దార్‌పటేల్‌నగర్, ఆరోఫేజ్‌లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, బాలాజీనగర్ పరిధిలోని ఆంజనేయనగర్, జనతానగర్, మూసాపేట్, ఇందిరానగర్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, హబీబ్‌నగర్, పవర్‌నగర్, ప్రగతినగర్, వసుంధర హాస్పిటల్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

అడ్డగుట్ట ఫీడర్ పరిధిలో..

హైదర్‌నగర్: అడ్డగుట్ట 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు అడ్డగుట్ట రోడ్డు నంబర్ 1 నుంచి 9 వరకు, ఆదిత్యనగర్, ప్రగతి రోడ్డులో విద్యుత్ ఉండదని ఏఈ దయానంద్ తెలిపారు. హెచ్ఎంటీ హిల్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 3.30 గంటల వరకు హెచ్ఎంటీహిల్స్, అడ్డగుట్ట రోడ్డు నంబర్ 1,2,3,4లలో విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

హైదర్‌నగర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ బాబురావు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొత్తపల్లి చిన్న(29) భార్య పిల్లలతో కలిసి కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో నివాసం ఉంటున్నాడు. కుటుంబపోషణ కోసం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ప్రతిరోజూ అతను మద్యం సేవించేవాడు. తన జీతంతో పాటు భార్య గౌరి దాచుకున్న డబ్బుతో మద్యం తాగేవాడు. అంతటితో ఆగకుండా భార్యతో గొడవపడేవాడు. ఆదివారం పిల్లలకు బ్యాగ్‌లు కొనేందుకు కొత్తపల్లి చిన్న తన పిల్లలను ఎర్రగడ్డ సంతకు తీసుకెళ్లి వారిని అక్కడే వదిలేశాడు. పిల్లలు బస్సులో ఇంటికి వచ్చారు. అర్ధరాత్రి ఇంటికి వచ్చిన చిన్న భార్యతో ఘర్షణ పడి కత్తితో చేయి కోసుకున్నాడు. అనంతరం గదిలోకి వెళ్లి చున్నితో ఉరివేసుకున్నాడు. గది తలుపులు తెరిచిన భార్య కత్తి సాయంతో చున్నిని కోసింది. ఈ సమయంలో అతని తలకు గాయమైంది. పక్కింటి వారి సాయంతో భార్య గౌరి అంబులెన్స్‌కు ఫోన్ చేసింది. సిబ్బంది పరిశీలించి కొత్తపల్లి చిన్న మృతిచెందినట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రాయదుర్గం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి ఔటర్‌రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు ఎన్‌సీసీ ఫ్లైఓవర్ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సుమారు 37 ఏళ్ల వయసున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో స్థానికులు సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వారు ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి

రాయదుర్గం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతిచెందిన ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి ఖాజాగూడ సాయికృపా కాలనీలో నివసించే కిషోర్ టైల్స్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం పనిచేసే ప్రాంతంలో ప్రహరీ వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెంది కనిపించాడు. దీంతో కాంట్రాక్టర్, అతని సోదరుడు దశరథ్‌కు సమాచారం అందించాడు. 15న రాత్రి భోజనం చేసి అదే బిల్డింగ్‌లో పైకి వెళ్లి పడుకున్నాడని, ఉదయం లేచిచూడగా ప్రహరీ పక్కన మృతిచెంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని తల, ముక్కు నుంచి రక్తస్రావం అయిన ఆనవాళ్లు ఉన్నాయని, కిషోర్ మృతిపై తనకు అనుమానాలు ఉన్నట్లు అతని సోదరుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కిషోర్ సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.



పైపులైను పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి

హైదర్‌నగర్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): డివిజన్ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని రామ్‌నరేష్‌నగర్ 5వ లైన్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీవరేజ్ పైపులైను పనులకు కాలనీ అసోసియేషన్ సభ్యులు, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ సిబ్బందితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు వేగవంతంగా, నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలన్నారు. పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ సూపర్‌వైజర్ నరేంద్ర, నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



భక్తులకు భోజనం వడ్డిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

హైదర్‌నగర్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ దత్తాత్రేయ కాలనీలోని సాయిబాబా ఆలయ 14వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో ఆయన పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, పీఎల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్, నాగేష్‌గౌడ్, జగదీష్, మధుసూదన్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, శంకర్‌గౌడ్, మంజుల, నాగమణి, ప్రసన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు

- **అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉపకమిషనర్**

గచ్చిబౌలి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు ఎథేచ్ఛగా సాగుతున్నాయని, అధికారులు పట్టించుకోవడం లేదంటూ పలు కాలనీల ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కొండాపూర్, శ్రీరాంనగర్, ఏబీసీ కాలనీల్లో అక్రమ నిర్మాణాలతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, 20 గజాల్లో 5 నుంచి 6 అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని చెప్పారు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలు కాలనీల ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ ప్రశాంతి మాట్లాడుతూ.. ప్రజలు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం ఏంటని అధికారులపై మండిపడ్డారు. ఇప్పటి నుంచి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అనుమతులకు మించి చేపట్టే నిర్మాణాలను ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నీట్ ర్యాంకర్‌కు అభినందన

గచ్చిబౌలి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): నీట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన శేరిలింగంపల్లి మాతృశ్రీనగర్‌కు చెందిన జీవన్ సాయికుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నేత జగదీశ్వర్‌గౌడ్ అభినందించారు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో సాయికుమార్ జాతీయ స్థాయిలో 18 ర్యాంక్ సాధించగా.. తెలుగు రాష్ట్రాల్లో టాపర్‌గా నిలిచాడు. సోమవారం అతను జగదీశ్వర్‌గౌడ్‌ను కలవగా స్వీటు తినిపించి శాలువాతో సత్కరించారు.



జీవన్ సాయికుమార్‌కు స్వీట్ తినిపిస్తున్న జగదీశ్వర్‌గౌడ్



పతకంతో ఆరాధ్య

జాతీయ కరాటే పోటీల్లో ఆరాధ్యకు కాంస్యం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మియాపూర్‌కు చెందిన తాళపత్రి ఆరాధ్య కాంస్య పతకం కొల్లగొట్టింది. ఈనెల 12వ తేదీ నుంచి డెహ్రాడూన్‌లో జరుగుతున్న ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. ఇందులో కటా వ్యక్తిగత విభాగంలో ఆరాధ్య తృతీయ స్థానంలో నిలిచి పతకం సాధించింది. ఆరాధ్య గతంలో జరిగిన కామన్వెల్త్ కరాటే చాంపియన్‌షిప్‌లో స్వర్ణ, కాంస్య పతకాలు గెలిచింది. మియాపూర్‌లోని రైయన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో కోచ్ నరేష్ వద్ద ఆరాధ్య శిక్షణ తీసుకుంటోంది.

ఆహ్లాదం పంచే పార్కుకు ఆదరణ కరువు

- విరిగిన చెట్ల కొమ్మలను తొలగించని అధికారులు
- ప్రవేశ ద్వారానికి అడ్డంగా పడిపోయిన నేమ్ బోర్డు
- వారం రోజులు గడిచినా పట్టించుకోని అధికారులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు

చందానగర్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఆహ్లాదంతో పాటు మానసిక ప్రశాంతతను అందించే పార్కులు నిర్వహణ లోపంతో అధ్వానంగా మారుతున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చందానగర్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీ, శుభోదయ, డిఫెన్స్ కాలనీల మధ్యలో ఉన్న స్థలంలో చుట్టూ ప్రహరీ నిర్మించి పార్కును ఏర్పాటు చేశారు. పూల మొక్కలు, నీడనిచ్చే చెట్లను పెంచారు. అందులో జీహెచ్‌ఎంసీ లక్షల రుపాయలు వెచ్చించి ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసింది. సుమారు 10 కాలనీలకు చెందిన ప్రజలు ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వస్తుంటారు. వృద్ధులు, మహిళలు సైతం జిమ్ చేస్తున్నారు. ఈ ప్రాంతంలో మరో పార్కు లేకపోవడంతో వందల సంఖ్యలో ప్రజలు ఇక్కడికి వస్తున్నారు. దీంతో నిత్యం సందర్శకులతో కళకళలాడుతుంది.

పార్కులోకి వెళ్లలేని పరిస్థితి

అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పార్కులోని చెట్లు, కొమ్మలు విరిగి మొక్కలపై, వాకింగ్ ట్రాక్‌పై పడ్డాయి. పార్కు ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన బోర్డు సైతం విరిగి పడింది. దీంతో లోపలికి వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. వారం రోజుల నుంచి పార్కులోకి ఎవరూ వెళ్లడం లేదు. ఈ క్రమంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులు గడిచినా విరిగిన చెట్ల కొమ్మలు, పేరు బోర్డును తొలగించలేదంటే ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల చిత్తశుద్ధి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో కనీసం వాకింగ్ చేసుకునే అవకాశం లేకుండా పోయిందని ఫ్రెండ్స్ కాలనీ, శుభోదయ, సురక్ష, విద్యానగర్, కైలాస్‌నగర్ కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



పార్కు గేటుకు అడ్డంగా పడి ఉన్న నేమ్ బోర్డు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): శాంతినగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శాంతినగర్, రఘుపతిరెడ్డి ఇల్లు ప్రాంతం, కడిమి ఆస్పత్రి, హుడా కేఫ్ మెయిన్ రోడ్డులో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. అదేవిధంగా హుడాకాలనీ 11కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హుడాకాలనీ, వాటర్‌ట్యాంక్ ప్రాంతం, పార్కు వెనుక ప్రాంతం, ఎంఎంటీఎస్ స్టేషన్ రోడ్డు, ఆర్‌ఎస్ బ్రదర్స్ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

అడ్డగుట్ట ఫీడర్ పరిధిలో..

హైదర్‌నగర్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు అడ్డగుట్ట రోడ్డు నంబర్ 1 నుంచి 9 వరకు, ఆదిత్యనగర్, ప్రగతి రోడ్డులో విద్యుత్ ఉండదని ఏఈ దయానంద్ తెలిపారు. హెచ్‌ఎంటీ హిల్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 3.30 గంటల వరకు హెచ్‌ఎంటీహిల్స్, అడ్డగుట్ట రోడ్డు నంబర్ 1,2,3,4లలో విద్యుత్ ఉండదన్నారు.

డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- రూ.1.60 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గచ్చిబౌలి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ల పరిధిలో రూ.1.60 కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చాలా కాలంగా కొండాపూర్, శ్రీరాంనగర్, రాఘవేంద్రనగర్, మసీదుబండ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఇబ్బందులను గమనించి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. భూగర్భ డ్రైనేజీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రజలు మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ముందువరుసలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు సందీప్, రమేశ్, కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మసీదుబండలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

అధికారులతో సమావేశం

చందానగర్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలో వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం మియాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే

హైదర్‌నగర్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్, సాయిచరణ్ కాలనీల్లో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం పాదయాత్ర చేశారు. అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ఇంద్రానగర్, సాయిచరణ్ కాలనీల ప్రజల విజ్ఞప్తి మేరకు అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఆర్‌పీలు సత్యనారాయణ, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

రాయదుర్గం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి ఔటర్‌రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు ఎన్‌సీసీ ఫ్లైఓవర్ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సుమారు 37 ఏళ్ల వయసున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో స్థానికులు సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వారు ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి

రాయదుర్గం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతిచెందిన ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి ఖాజాగూడ సాయికృపా కాలనీలో నివసించే కిషోర్ టైల్స్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం పనిచేసే ప్రాతంలో ప్రహరీ వద్ద అనుమానాస్పద స్థితిలో మృతిచెంది కనిపించాడు. దీంతో కాంట్రాక్టర్ అతని సోదరుడు దశరథ్‌కు సమాచారం అందించాడు. 15వ తేదీ రాత్రి భోజనం చేసి అదే బిల్డింగ్‌లో పైకి వెళ్లి పడుకున్నాడని, ఉదయం లేచిచూడగా ప్రహరీ పక్కడ మృతిచెంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని తల, ముక్కు నుంచి రక్తస్రావం అయిన అనవాళ్లు ఉన్నాయని, కిషోర్ మృతిపై తనకు అనుమానాలు ఉన్నట్లు అతని సోదరుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

హైదర్‌నగర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ బాబురావు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొత్తపల్లి చిన్న(29) భార్య పిల్లలతో కలిసి కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో నివాసం ఉంటున్నాడు. కుటుంబపోషణ కోసం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తన జీతంతో పాటు భార్య గౌరి దాచుకున్న డబ్బుతో నిత్యం మద్యం తాగేవాడు. ఈ క్రమంలో తరచూ భార్యతో గొడవపడేవాడు. ఆదివారం పిల్లలకు బ్యాగ్‌లు కొనేందుకు కొత్తపల్లి చిన్న తన పిల్లలను ఎర్రగడ్డ సంతకు తీసుకెళ్లి వారిని అక్కడే వదిలేశాడు. పిల్లలు బస్సులో ఇంటికి వచ్చారు. అర్ధరాత్రి ఇంటికి వచ్చిన చిన్న భార్యతో ఘర్షణ పడి కత్తితో చేయి కోసుకున్నాడు. అనంతరం గదిలోకి వెళ్లి ఉరివేసుకున్నాడు. గది తలుపులు తెరిచిన భార్య కత్తి సాయంతో చున్నిని కోసింది. ఈ సమయంలో అతని తలకు గాయమైంది. పక్కింటి వారి సాయంతో భార్య గౌరి అంబులెన్స్‌కు ఫోన్ చేసింది. సిబ్బంది పరిశీలించి అతడు మృతి చెందినట్లు చెప్పారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్ హేమంత్

గచ్చిబౌలి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే అధికారులకు సూచించారు. వర్షాకాలంలో ఎదురయ్యే వరద సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు, ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ ప్రత్యేక బృందాలను నియమించింది. హైడ్రా అధికారుల పర్యవేక్షణలో ఈ బృందాలు పనిచేయనున్నాయి. ఈ క్రమంలో సోమవారం జోనల్ కమిషనర్ హేమంత్ ఈ బృందాలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. వర్షాలు పడే సమయంలో రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని.. వారంతా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఈ టీమ్ సభ్యులపై ఉందన్నారు. ఎక్కడ సమస్యలు ఉన్నా సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని ప్రజలకు అండగా నిలుస్తారని చెప్పారు. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో సమావేశమైన జోనల్ కమిషనర్ హేమంత్

ప్రజల దృష్టి మరల్చేందుకే నోటీసులు

- కేసీఆర్, కేటీఆర్‌కు నోటీసులివ్వడంపై ఎమ్మెల్యే ఆగ్రహం

కూకట్‌పల్లి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చేందుకే కేసీఆర్, కేటీఆర్‌కు నోటీసులు పంపుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ శ్రేణులు సోమవారం తెలంగాణ భవన్ నుంచి ఏసీబీ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ నోటీసులకు కేసీఆర్, కేటీఆర్ భయపడరని అన్నారు. బీఆర్‌ఎస్ అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పార్టీ నేతలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ధర్మం ఎప్పటికైనా గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పాలనలో హైదరాబాద్ ఇమేజ్ మొత్తం దెబ్బతీశారని విమర్శించారు. రాష్ట్రం సిద్ధించిన పదేళ్లలోనే తెలంగాణ దేశంలో అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కాంగ్రెస్ పాలనలో చిన్న వ్యాపారులు మొదలుకుని అన్ని రంగాల వారు ఆవేదన చెందుతున్నారని అనానరు. రియల్ రంగం పూర్తిగా కుదేలైందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ కోసం ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ పాలకులకు ప్రజలు ఈ సారి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.



కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు తెలంగాణ భవన్‌కు వెళ్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, బీఆర్‌ఎస్ నాయకులు

మంత్రి వివేక్‌కు శుభాకాంక్షలు

హైదర్‌నగర్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఇటీవల కార్మికశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన గడ్డం వివేక్‌ను కూకట్‌పల్లి నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేద ప్రజలు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ కార్యదర్శి సురేష్, జాయింట్ సెక్రటరీ డి.వెంకటపతి, పోలేపల్లి శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు.



వివేక్‌కు శుభాకాంక్షలు చెబుతున్న నాగరాజు

పూడిక తీయకుంటే ఎలా?

- నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు
- కొన్ని ప్రాంతాల్లోనే తొలగిస్తున్న సిబ్బంది
- తొలగించని కాలనీల్లో ముంపు సమస్య తలెత్తే అవకాశం
- వర్షాకాలం నేపథ్యంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

చందానగర్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో నగరంలో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నాలాల్లో పూడికతీత కోసం ప్రభుత్వం నిధులు సైతం మంజూరు చేసింది. పూడికతీత పనులు సంవత్సరంలో రెండు విడతలుగా నిర్వహిస్తారు. జనవరి నుంచి మే నెల వరకు.. రెండో విడత జూన్ నుంచి జనవరి వరకు నిర్వహిస్తారు. ఇందుకోసం ఈ ఏడాది జంట సర్కిళ్లకు సుమారు 6 కోట్ల రుపాయలు జీహెచ్‌ఎంసీ కేటాయించింది. అయితే శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలో నాలాల పూడికతీత పనులు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. కొన్ని ప్రధాన నాలాల్లో పూడిక తీసి మిగిలినవాటిని వదిలేస్తున్నారు. దీంతో నాలాల్లో చెత్తాచెదారం, వ్యర్థాలు, పిచ్చిమొక్కలు నిండి ఉండడంతో వరద ముంపుతో సమస్యలు వస్తాయని కొన్ని కాలనీలవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల పూడికతీసిన వ్యర్థాలను నాలాల ఒడ్డునే వేస్తున్నారు. వర్షం వస్తే అవి తిరిగి నాలాల్లోకి చేరే అవకాశం ఉంది. సకాలంలో వ్యర్థాలు తొలగించడంలో సదురు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్ ప్రాంతంలో కొన్ని నాలాల్లో పిచ్చిమొక్కలు, వ్యర్థాలు ఉన్నాయి. అధికారులు స్పందించి అన్ని నాలాల్లో పూడికతీత పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బొల్లారం నాలాలో బండరాళ్లు



మియాపూర్‌లోని ఓ నాలాలో పిచ్చిమొక్కలు



పూర్తిస్థాయిలో పూడిక తీయాలి



చందానగర్ సర్కిల్ పరిధిలోని నాలాల్లో పూడిక తీత పనులు కొనసాగుతున్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో పూడికతీయడం లేదు. దీంతో ఆ ప్రాంతాల్లో ముంపు సమస్య తలెత్తే అవకాశం ఉంది. ఇటీవల కురిసిన వర్షానికి నాలాల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. వెంటనే దానిని తొలగించాలి.

- జనార్దన్, చందానగర్



అక్రమ నిర్మాణాలను ఆపాలి

ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

పలు చోట్ల 'ప్రజావాణి'లో ఫిర్యాదులు


బాచుపల్లి, బౌరంపేటలో కబ్జాలపై అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్

దుండిగల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : బౌరంపేట గ్రామంలో లావణి పట్టా భూమిలో అక్రమ గెస్ట్ హౌజ్ నిర్మాణం, అదే విధంగా బాచుపల్లి సర్వే నెంబర్ 283లో పత్తికుంట ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని నిజాంపేట కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ మేడ్చల్ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ, బౌరంపేట సర్వే నెంబర్ 166/15లో లావణి పట్టా భూమిలో అనుమతిలేకుండా గెస్ట్ హౌజ్‌ను నిర్మించినా దుండిగల్ తహసీల్దార్ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడంలేదని, ఈ విషయంలో జోక్యం చేసుకుని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు. అదే విధంగా బాచుపల్లి గ్రామ పరిధిలోని పత్తికుంట చెరువు సర్వే నెంబర్ 283 ఎఫ్‌టీఎల్‌లో సప్తపది గార్డెన్‌ను గతంలో సీజ్ చేసిన అధికారులు మళ్లీ నిర్వాహకులు తొలగించారు. దీనికి కూడా నీటి పారుదల శాఖ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నారని, వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

నిజాంపేటలో..


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

నిజాంపేట్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఎందుకంత ప్రేమ అని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అన్నారు. బాచుపల్లి మండల పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సోమవారం జరిగిన ప్రజావాణిలో సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ సీపీఐ నాయకులతో కలిసి మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు, రోడ్ల కబ్జాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయన్నారు. కొందరు ప్రైవేట్ భూములను ఆసరాగా చేసుకుని పక్కనున్న ప్రభుత్వ భూములను కలుపుకుని అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని, ఈవిషయంలో రెవెన్యూ అధికారులు బాచుపల్లి తహసీల్దార్, ఆర్‌ఐలు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. అధికారులు కేవలం నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా జీ+6 వరకు భవనాలను నిర్మిస్తున్నా కనీస చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలమయ్యారని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి వినతులు


ప్రజావాణి దరఖాస్తులపై చర్చిస్తున్న డీసీ మల్లారెడ్డి, అధికారులు

కుత్బుల్లాపూర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్‌కు 2, ఇంజనీరింగ్‌కు 1, పారిశుధ్య విభాగానికి ఒకటి మొత్తం 4 దరఖాస్తులు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. అదే విధంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో ఇంజనీరింగ్ విభాగానికి 9, టౌన్ ప్లానింగ్‌కు 4, పారిశుధ్యం, విద్యుత్ విభాగానికి ఒక్కొక్కటి మొత్తం 15 దరఖాస్తులు వచ్చినట్లు ఉప కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఉప కమిషనర్లు తెలిపారు. అనంతరం దరఖాస్తులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జలమండలి ప్రజావాణిలో 4 ఫిర్యాదులు

పేట్ బషీరాబాద్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీ కాలనీ కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలోని ప్రజావాణిలో సోమవారం నాలుగు ఫిర్యాదులు అందాయి. చింతల్ బాపునగర్, శ్రీరాంనగర్ కాలనీలలో లోప్రెషర్, బృందావన్ కాలనీ, వైష్ణవీ నగర్‌లో మురుగునీటి సమస్య, ఇంద్రసింగ్‌నగర్‌లో నూతన పైప్‌లైన్ వేయాలని అధికారులకు ప్రజలు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా జీఎం మాధవి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిబ్బందికి సూచనలు, సలహాలు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీజీఎంలు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


జేసీబీలతో డబ్బాలను తొలగిస్తున్న అధికారులు

హౌసింగ్‌బోర్డు స్థలంలో అక్రమ నిర్మాణాల తొలగింపు

పేట్ బషీరాబాద్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : హౌసింగ్‌బోర్డు స్థలంలో వెలిసిన అక్రమ షెడ్లను, టీ స్టాళ్లను అధికారులు సోమవారం తొలగించారు. కుత్బుల్లాపూర్ ఏపీహెచ్‌బీ కాలనీలోని హౌసింగ్‌బోర్డు స్థలంలో పదేళ్లుగా ఇసుక, కంకర, ఇటుక విక్రయాలు, టీ స్టాళ్లు, చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వీరికి గతంలోనే రెండు సార్లు అధికారులు నోటీసులిచ్చినా తొలగించకపోవడంతో హౌసింగ్ బోర్డు ఈఈ అంకమరావు, సెక్రెటరీ రాజేష్‌లు సిబ్బందితో కలిసి డబ్బాలను తొలగించారు. 10 రోజుల్లో వాటిని తొలగించాలని అధికారులు సూచించారు. ఇసుక, కంకర తొలగించకపోతే వాటిని తామే తరలిస్తామని హెచ్చరించారు. దీంతో లారీ యజమానులు, వ్యాపారస్తులు 15 రోజుల్లో మొత్తం ఖాళీ చేస్తామని కోరారు. త్వరలోనే రెండెకరాల 25 గుంటల హౌసింగ్ బోర్డు స్థలాన్ని వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.


సమావేశానికి హాజరైన పారిజాత నర్సింహారెడ్డి, దుర్గం భాస్కర్ నాయకులు, కార్యకర్తలు

కొంపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

నిజాంపేట్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను ఏర్పాటు చేసే విషయంలో భాగంగా నియోజక వర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అధ్యక్షతన కొంపల్లి కేవీఆర్ కన్వెన్షన్‌లో మంగళవారం నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి పరిశీలకులు పారిజాత నర్సింహారెడ్డి, దుర్గం భాస్కర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కమిటీల నియామకాల్లో భాగంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ సారథ్యంలో నూతన కమిటీల ఏర్పాటు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకునే పార్టీ అని, కార్యకర్తలు, నాయకులు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పార్టీ పదవులు వచ్చినా.. రాకపోయినా కార్యకర్తలు అధైర్యపడొద్దని, పార్టీ కోసం పని చేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఇవ్వడంతో పాటు పార్టీ అండగా ఉంటుందన్నారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, డివిజన్ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


సమావేశంలో పాల్గొన్న ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులతో డాక్టర్ హుస్సేన్

వైద్యులు సేవాగుణాన్ని పెంపొందించుకోవాలి : హుస్సేన్

షాపూర్‌నగర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): వైద్యులు సేవాగుణాన్ని పెంపొందించుకోవాలని సీపీడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హుస్సేన్ అన్నారు. సీజనల్ వ్యాధులపై ఆర్ఎంపీ, పీఎంపీలకు సోమవారం షాపూర్‌నగర్‌లోని శుభం హోటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు వారివారి ఏరియాలకు వెళ్లి మెరుగైన ప్రథమ చికిత్స చేయాలన్నారు. పేదలకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తమ బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీకాంత్ పెద్ది, రవళి, బయోటోరియామ్ కోచర్ ఎండీ ఖాదర్, సీపీడబ్ల్యూఏ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తల వర్క్‌షాప్


సమావేశంలో మాట్లాడుతున్న జేకే శేఖర్ యాదవ్

నిజాంపేట్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కాలంలో సాధించిన ఎన్నో విజయాలు, పర్యావరణ పరిరక్షణకై నిజాంపేటలో బీజేపీ అధ్యక్షుడు భిక్షపతియాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్, కో కన్వీనర్ శివాజీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మోదీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల విస్తరణ, డిజిటల్ ప్రజాసేవలు వంటి ఎన్నో సంస్కరణలు ఏర్పడ్డాయని అన్నారు.


జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదమని తెలిసినా.. ఒకే బైక్‌పై ఐదుగురు యువకులు ప్రయాణిస్తున్న దృశ్యం. - కుత్బుల్లాపూర్

వాటర్ వర్క్స్ కార్యాలయంలో చోరీకి యత్నం


గ్రిల్స్ తొలగించిన దొంగలు

జీడిమెట్ల, జూన్16 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని షాపూర్‌నగర్ వాటర్‌వర్క్స్ కార్యాలయంలో రెండురోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి యత్నించారు. దొంగలు కార్యాలయం కిటికీ గ్రిల్స్ తొలగించి లోపలికి చొరబడటానికి యత్నించారు. కార్యాలయంలోని పైప్‌లు, ఇంజన్లను దొంగిలించడానికి యత్నించారని, సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడి కోసంగాలిస్తున్నామని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తెలిపారు. వాటర్ వర్క్స్ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

CHANGE OF NAME

I, **TALA MOHAN S/o. TALA VEERAIAH,** 70 YEARS, R/o. H.No: 3-53/1, WARD No.6, QUTHBULLAPUR, HYDERABAD, JEEDIMETLA, QUTHBULLAPUR MANDAL, MEDCHAL - MALKAJGIRI DISTRICT, TELANGANA-500055. AS PER AFFIDAVIT MY NAME CHANGED FROM SURESH KUMAR TO **TALA MOHAN**

సూరారం బీజేపీ నూతన కమిటీ నియామకం

ప్రకటించిన డివిజన్ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్

షాపూర్‌నగర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం (129)డివిజన్ బీజేపీ నూతన కమిటీని డివిజన్ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ ప్రకటించారు. షాపూర్‌నగర్‌లోని ఉషోదయ టవర్స్‌లోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి దాసరి శంకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బావిగడ్డ రవి, సోషల్‌మీడియా అసెంబ్లీ కన్వీనర్ సాయి జైవంత్ పాల్గొనగా నూతన కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా తిరుపతిదాసు, ప్రశాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సరోజాదేవి, నరసింహ, వెంకటేష్, సిద్దార్థ, కార్యదర్శులుగా కిరణ్, సౌజన్య, మాధురి, శివకుమార్, కోశాధికారిగా రాజేష్‌జైన్‌ను నియమించారు.